క్లుప్తంగా

పంటల పరిశీలన



పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి శివాజీ

ఇబ్రహీంపట్నం: మండలంలో ఇటీవల ఈదురుగాలుల వర్షంతో నేలవాలిన నువ్వుల పంటను మండల ప్రత్యేకాధికారి బాలె శివాజీ, ఏవో దీపిక శుక్రవారం పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి మండలంలో ఇబ్రహీంపట్నం, వేములకుర్తి, కొజన్‌కొత్తూర్ గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా గుర్తించామని, ఈ గ్రామాల్లో వచ్చే నెల 10 వరకు వందశాతం ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ఇబ్రహీంపట్నంలో నర్సరీ, వైకుంఠధామం, బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని ఆయన పరిశీలించారు. ఎంపీడీవో ప్రభు, పంచాయతీ కార్యదర్శి చెదలు నారాయణ, నాయకులు నేమూరి నారాయణ పాల్గొన్నారు.

మైసమ్మతల్లికి పూజలు



పూజల్లో ఆటో యూనియన్ నాయకులు

జగిత్యాలరూరల్: జగిత్యాలరూరల్ మండలం పొరండ్ల గ్రామంలోని ఆటో యూనియన్ నాయకులు శుక్రవారం మైసమ్మతల్లికి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మైసమ్మతల్లి విగ్రహం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం వనభోజనాలు చేశారు. దుంపల రాజిరెడ్డి, చిలుకయ్య, మల్లయ్య, సత్తయ్య, మల్లేశ్, ఉదయ్, చంద్రయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

మల్లాపూర్: ఆర్టీసీ సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి ఆర్టీసీ డిపో మెనేజర్ వేదవతి కోరారు శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ సేవలను ప్రజలకు మరింతగా విస్తృతంగా అందించేందుకు ప్రయాణికుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించొద్దని, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడానికి ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు. వివాహాది శుభకార్యాలకు, తీర్థయాత్రలకు ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలని, అతి తక్కువ రేట్లకే సవరించిన నిబంధనలకు అనుగుణంగా బస్సుల సమయం, దూరాన్ని బట్టి అద్దెకివ్వనున్నట్లు వివరించారు. ఆర్టీసీ బస్సు బుకింగ్ కోసం సెల్ నంబర్ 99592 25927, 99592 35915ను సంప్రదించాలని సూచించారు.

దొంగతనాల నియంత్రణపై విస్తృత ప్రచారం



కథలాపూర్: దొంగతనాల నియంత్రణకు ప్రజలను అప్రమత్తం చేసేందుకు కథలాపూర్ పోలీసులు ఆటోకు మైకు, ఫ్లెక్సీ ఏర్పాటు చేసి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కథలాపూర్, దుంపేట, చింతకుంట, పెగ్గెర్ల గ్రామాల్లో ప్రచారం చేశారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఇతర గ్రామాలకు వెళ్లేటప్పుడు ఇంటికి తాళం వేయాలని, పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఆర్థికసాయం అందజేత



సాయం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

మల్లాపూర్: ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు మేమున్నాం అంటూ అండగా నిలుస్తున్నారు.. రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్–స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు. మండలంలోని రేగుంటకు చెందిన చందనగిరి విజయ(35) క్యాన్సర్ బారిన పడి ఇటీవల మృతి చెందింది. ఆల్ యూత్ అసోసియేషన్ – స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు శుక్రవారం చందనగిరి విజయ భర్త రాజేశ్, ఇద్దరు కుమార్తెలకు రూ.51వేలు అందించారు. రేగుంట ఆల్‌యూత్ అసోసియేషన్ – స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేని మల్లేశ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు బండెల నరేశ్, కోశాధికారి వేములవాడ దేవరాజం, ఆర్గనైజర్ మోతె రమేశ్, కార్యదర్శి కుందేల్ల రాజేశ్, సభ్యులు నిమ్మల అశోక్, మోతె రవి, చెన్నూరి రమేశ్, మామిడి నరహరి, బైర రాజు, నేరేళ్ల శ్రీను, సురకంటి వేణు, చెన్నూరి ప్రవీణ్, మాట్ల విజయ్, చిట్యాల ప్రశాంత్ పాల్గొన్నారు.

క్రీడాప్రాంగణాలు.. వివాదాస్పదం

- ఇరుగ్రామాల మధ్య ఏర్పాటు చేయడంతో స్థలం విషయంలో గొడవ
- కొన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వైనం
- అనువైన స్థలం లేక ఇబ్బందులు



రామకృష్ణాపూర్ గ్రామీణ క్రీడాప్రాంగణంలో ధాన్యం పోసిన కొడిమ్యాల రైతులు

కొడిమ్యాల: మారుమూల గ్రామాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామీణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు కొడిమ్యాల మండలంలో వివాదాస్పదమవుతున్నాయి. క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసుకునే స్థలం విషయమై గ్రామాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. సమస్య పరిష్కరించాల్సిన అధికారులు ఇచ్చే సమాచారంలో స్పష్టత లోపించడంతో వివాదం ముదురుతోంది.

స్థలం విషయంలో వివాదం..

గ్రామీణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసిన స్థలం విషయమై డబ్బుతిమ్మయ్యపల్లి, నాచుపల్లి గ్రామాల నాయకులు పరస్పరం పోలీస్‌స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ఫిర్యాదు చేసుకున్నారు. డబ్బుతిమ్మయ్యపల్లికి సంబంధించిన క్రీడా ప్రాంగణాన్ని నాచుపల్లి రెవెన్యూ శివారు పరిధిలో ఏర్పాటు చేశారు. తమ రెవెన్యూ పరిధిలోని స్థలంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసినందుకు నాచుపల్లి గ్రామస్తులు క్రీడా ప్రాంగణం బోర్డు తొలగించారు. మండల స్థాయి అధికారుల సూచన మేరకే నాచుపల్లి రెవెన్యూ శివారులో గ్రామీణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశామని.. బోర్డుతో పాటు, క్రీడా పరికరాలు పోయాయని డబ్బుతిమ్మయ్యపల్లి నాయకులు ఫిర్యాదు చేశారు. తమ అనుమతి లేకుండా రెవెన్యూ పరిధిలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారని, తొలగించాలని చెప్పినా పట్టించుకోలేదని డబ్బుతిమ్మయపల్లి ప్రజాప్రతినిధులు, అధికారులపై నాచుపల్లి నాయకులు ఫిర్యాదులు సమర్పించారు.

ఉన్నతాధికారులు అనుమతించారని..



రెవెన్యూ శివారు పరిధిలోని ఏ గ్రామంలోనైనా క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. నాచుపల్లి రెవెన్యూ శివారు పరిధిలో తమ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఉన్నతాధికారులు అనుమతించారని డబ్బుతిమ్మయ్యపల్లి సర్పంచ్ చెప్పడంతో అనుమతించాం. తర్వాత నాచుపల్లి గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. దీంతో మరో ప్రదేశంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం.

– స్వర్ణ, తహసీల్దార్, కొడిమ్యాల

కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు..

కొడిమ్యాల రెవెన్యూ పరిధిలోని రామకష్టాపూర్ గ్రామానికి సంబంధించిన గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని కొడిమ్యాల శివారులో బీసీ కాలనీ కోసం కేటాయించిన స్థలంలో ఏర్పాటు చేశారు. ఈ ప్రదేశం రామకష్టాపూర్‌కు 4కిలోమీటర్ల దూరం ఉండడంతో పాటు, గ్రామం నుంచి క్రీడా ప్రాంగణానికి వెళ్లేందుకు సరైన దారి లేదు. బీసీ కాలనీకి సంబంధించిన స్థలంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రం నిర్వహిస్తారు. అదే ప్రదేశంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడంతో స్థల సమస్య వస్తోందని కొడిమ్యాల రైతులు పేర్కొంటున్నారు.

అనువైన స్థలం లేక..

మండలంలోని చింతలపల్లికి సంబంధించిన ప్రాంగణ నిర్మాణం ఇంకా ప్రారంభం కాలేదు. కొడిమ్యాల పంచాయతీ పరిధి బీసీ కాలనీలో క్రీడాప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారుల ప్రతిపాదించగా.. స్థలం తమ గ్రామానికి దూరంగా ఉంటుందని గ్రామస్తులు తిరస్కరించారు. క్రీడా ప్రాంగణాల స్థలాల విషయమై జరుగుతున్న వివాదం గురించి స్థానిక ఎంపీడీవో పద్మజారాణి వివరణ కోరగా.. తహసీల్దార్ ఆధ్వర్యంలో స్థలాల ఎంపిక జరుగుతుందని, అనంతరం పనులు చేపడుతామని పేర్కొన్నారు.

స్థలం విషయంలో జోక్యం



మా గ్రామ రెవెన్యూ పరిధిలోని స్థలంలో డబ్బుతిమ్మయపల్లికి చెందిన క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. గతంలోనూ మా రెవెన్యూ పరిధిలోని స్థలం విషయంలో జోక్యం చేసుకున్నారు. గ్రామస్తులందరూ అభ్యంతరం చెప్పడంతో క్రీడా ప్రాంగణబోర్డును తొలగించాం.

– అంబటి లత, సర్పంచ్, నాచుపల్లి

ఖర్చుచేసిన నిధుల సంగతేంటి?



అధికారుల సూచన మేరకే నాచుపల్లి రెవెన్యూ శివారు పరిధిలో గ్రామీణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశాం. అధికారులు స్థలాన్ని పరిశీలించారు. స్థలం చదును, పరికరాల కోసం రూ.80వేల వరకు ఖర్చు అయింది. ఇప్పుడు గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని మరో ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలి అంటున్నారు. ఖర్చుచేసిన నిధుల సంగతేంటి?. – డబ్బు రాధ, సర్పంచ్, డబ్బుతిమ్మయ్యపల్లి

దళితుల ఆత్మబంధువు కేసీఆర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

జగిత్యాల: దళితుల ఆత్మబంధువు సీఎం కేసీఆర్ అని, దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దళితబంధు పథకం ప్రవేశపెట్టారని, దీనిపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆరోపణలు చేయడం ఆయన ఉనికి కోసమేనని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. దళితబంధులో అవినీతి జరిగితే నిరూపించాలి గానీ మాటలను వక్రీకరించడం సమంజసం కాదన్నారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత, లైబ్రరీ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, మల్యాల జెడ్పీటీసీ రాంమోహన్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ సాగర్‌రావు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్

మల్యాల: రైతు అకాల మరణంతో కుటుంబం రోడ్డున పడకూడదని, రైతు కుటుంబానికి ఆర్థిక భరోసానిచ్చేందుకు రైతుబీమా ప్రవేశపెట్టామని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని నూకపల్లికి చెందిన మునుగూర మోహన్ అనారోగ్యంతో మృతిచెందగా, శుక్రవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.5లక్షల విలువైన రైతుబీమా ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. పోతారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త మీనుగు అఖిలేష్ మృతిచెందగా, రూ.2లక్షల విలువైన ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. జెడ్పీటీసీ కొండపల్కల రాంమోహన్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొరండ్ల నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఎడిపెల్లి అశోక్, సర్పంచ్ ఎడిపెల్లి సుగుణ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, పీఏసీఎస్ చైర్మన్లు అయిల్నేని సాగర్‌రావు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఆసం శివకుమార్, సర్పంచ్ ఎడిపెల్లి సుగుణ, రాసమల్ల హరీశ్ ఎంపీటీసీ మారంపల్లి నర్సవ్వనారాయణ, పొన్నం మల్లేశం, గడ్డం మల్లారెడ్డి, జోగినిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేద యువతి వివాహానికి సాయం



సాయం అందజేస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల: భగవాన్ శ్రీసత్యసాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దంపతుల సహకారంతో పేద యువతి వివాహానికి సాయం అందించారు. ధర్మపురి మండలం దమ్మన్నపేటకు చెందిన నేరెల్ల జల వివాహానికి సామగ్రి సాయం కోరగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి–అహల్యాదేవి దంపతులు సామగ్రి అందజేశారు. సత్యసాయిబాబా సేవా సమితి సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

రూ.5 లక్షల నిధులు మంజూరు..

పట్టణంలోని పద్మశాలి సేవా సంఘ భవనం అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పట్టభద్రుల నిధుల నుంచి రూ.5లక్షలు మంజూరు చేశారు.

పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె



కోరుట్లరూరల్: సమ్మె చేస్తున్న కార్యదర్శులు

సారంగాపూర్/కథలాపూర్/పెగడపల్లి/ఇబ్రహీంపట్నం/కోరుట్లరూరల్/రాయికల్/గొల్లపల్లి/మల్యాల: రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నోటిఫికేషన్ సమయంలో చెప్పిన విధంగా మూడేళ్ల పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వం జీవో నెం 26 ద్వారా మరో సంవత్సరం పొడిగించిందని పేర్కొన్నారు. ఏప్రిల్ 11వ తేదీతో గడువు ముగిసినప్పటికీ ప్రభుత్వం తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించక పోవటంతో గత్యంతరం లేక సమ్మెకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని కోరారు.

బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా రవి



నియామక పత్రం అందుకుంటున్న రవికుమార్

కోరుట్లరూరల్: మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామానికి చెందిన భీమనాతి రవికుమార్ బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా నియామకమయ్యారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ గువారం హైదరాబాద్‌లో రవికుమార్‌కు నియామకపత్రం అందించారు. తన నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు గంగాధర్, ప్రసాద్‌కు రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

✦ఎకరానికి రూ.10వేల పరిహారం

మెట్‌పల్లి: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేల చొప్పున పరిహారం అందజేస్తామని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శుక్రవారం తెలిపారు. నియోజకవర్గంలో నువ్వులు, మామిడి, వరి తదితర పంటలు అకాల వర్షాలకు దెబ్బతిన్నాయన్నారు. రైతులకు జరిగిన నష్టంపై నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అలాగే మొక్కజొన్న కొనుగోలు చేయడానికి, మండలానికి ఒక కేంద్రం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

✦గంజాయి వ్యసనాలకు బానిస కావొద్దు

సారంగాపూర్: యువకులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని ఎస్సై మనోహర్‌రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో పోలీసులు పలు సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ పొంపర్తి లక్ష్మి, ఎంపీటీసీ ఏలేటి మమత, విండో చైర్మన్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

✦కంటివెలుగు ప్రారంభం

గొల్లపల్లి: మండలంలోని ఇబ్రహీంనగర్ గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ నేరెల్ల గంగారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏలేటి ఆశిరెడ్డి, ఎంపీటీసీ లంబ దనవ్వ, వార్డుసభ్యులు తరాల పుల్లయ్య, బత్తిని రాజయ్య, బొల్లం రమేశ్, చల్లూరి శోభన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

✦ఘనంగా ప్రిస్కూల్ డే

గొల్లపల్లి: మండలంలోని మల్లన్నపేట, తిర్మలాపూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం ప్రిస్కూల్ డే వేడుకలు నిర్వహించారు.

✦పాదయాత్ర ముగింపు సభకు తరలిరండి

కథలాపూర్: దళిత్‌శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో విశారదన్ మహరాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల పాదయాత్ర 30న ముగియనుందని డీఎస్పీ నాయకులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కథలాపూర్‌లో మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో పాదయాత్ర ముగింపు సభకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అధికసంఖ్యలో తరలిరావాల ని కోరారు. గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు.

✦రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి: ఆస్తి పన్నుపై 5శాతం రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ శుక్రవారం తెలిపారు. బిల్లుల చెల్లింపు కోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 2071 మంది వినియోగదారులు రాయితీని వినియోగించుకున్నారన్నారు. 30 వరకు గడువు ఉందని, ప్రజలు బిల్లులు చెల్లించి సహకరించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

మేడిపెల్లి: మండల కేంద్రంలోని పీఎస్‌ఆర్ గార్డెన్‌లో శుక్రవారం మేడిపెల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2004–05లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. నవీన్, రవికాంత్, ప్రతాప్, అనిల్, సురేశ్, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలి



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల: నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రూ.11.15కోట్లతో చిన్నకెనాల్ నుంచి రామాలయం వరకు బీటీరోడ్డు నిర్మిస్తామని, దీంతో నాలుగులైన్ల బీటీరోడ్డు ఏర్పడి ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ రోడ్డు మెడికల్ కళాశాలకు వెళ్లేందుకు అనువుగా ఉంటుందని, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే మెడికల్ కళాశాల నిర్మాణానికి రూ.150 కోట్లు మంజూరయ్యాయని, పనులు సైతం ప్రారంభమైనట్లు తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్లు శ్రీలత, రాజ్‌కుమార్, ప్రశాంత్, అరుముల్ల పవన్, బింగి రాజేశ్, రాము, రాకేశ్, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడిమ్యాల: అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో మండలంలోని పూడూరులో జగిత్యాల–కరీంనగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సుమారు గంటసేపు రహదారిపై వాహనాలు నిలవడంతో పోలీసులు కాంగ్రెస్ నాయకులకు నచ్చజెప్పి రాస్తారోకో విరమింపజేశారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మామిడి రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎకరానికి రూ.50వేల పరిహారం చెల్లించాలని, రూ.లక్ష రుణమాఫీ వెంటనే అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరి నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు సావనపెల్లి రమేశ్, గోగూరి నాగభూషణ్‌రెడ్డి, కడారి మల్లేశం, నాయకులు ఆనంద్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజేందర్, ముత్యం శంకర్, రాఘవరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, అజయ్‌గౌడ్, జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేస్తాం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ హన్మండ్లు

రాయికల్: మున్సిపాలిటీలో తాగునీటి ఎద్దడి నివారణకు నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వారం స్వచ్ఛ శుక్రవారం నిర్వహిస్తామని, అన్ని వార్డుల్లో పారిశుధ్యంపై దృష్టి సారించి చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో మిషన్ భగీరథ నీరు పూర్తిస్థాయిలో సరఫరా కాకపోవడంతో తాగునీటి ఎద్దడి నివారణ కోసం నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తామన్నారు. 22 అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. కమిషనర్ గంగుల సంతోష్‌కుమార్, కౌన్సిలర్లు కన్నక మహేందర్, సాయికుమార్, శ్రీధర్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, అన్వరిబేగం, శ్రీరాముల సువర్ణ, మ్యాకల కాంతారావు, కోఆప్షన్ సభ్యులు మహేందర్‌బాబు, మొరాజొద్దీన్, మేనేజర్ వెంకటి, ఏఈ ప్రసాద్, జేఏవో శివకుమార్ పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం అందించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

కోరుట్లరూరల్: మండలంలో పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ నీరటి రాజేశ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల వడగండ్ల వానలు, ఈదురు గాలులకు వరి, నువ్వు, మామిడి, జామ, కూరగాయల పంటలకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. పంటనష్టంపై ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవటం లేదని, నామమాత్రపు సర్వేలు జరిపి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని వినతిపత్రంలో కోరారు. యూసుఫ్‌నగర్ సర్పంచ్ గుగ్గిళ్ల తుక్కారాం గౌడ్, బీజేపీ నాయకులు సంకు నరేందర్, అంబల్ల సుదర్శన్, యాదగిరి బాబు, దారిశెట్టి గణేశ్, తుక్కారెడ్డి, చల్ల లింగారెడ్డి, గంగాధర్, నర్సయ్య, భూమానందం పాల్గొన్నారు.

మెట్‌పల్లి - వేములవాడ బస్సు ప్రారంభం



బస్సుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

కథలాపూర్: మెట్‌పల్లి నుంచి కథలాపూర్ మండలం పెగ్గెర్ల, భూషణరావుపేట, చింతకుంట, దుంపేట గ్రామాల మీదుగా వేములవాడకు వెళ్లే ఆర్టీసీ బస్సును శుక్రవారం ప్రారంభించారు. కాగా ఈ బస్సుకు పెగ్గెర్ల, భూషణరావుపేట, చింతకుంట గ్రామస్తులు స్వాగతం పలికారు. వేములవాడ రాజన్న దర్శనానికి వెళ్లే భక్తులకు నేరుగా బస్సు సౌకర్యం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. కోరుట్ల డిపోకు చెందిన ఈ బస్సు రోజుకు నాలుగు ట్రిప్పుల సౌకర్యం కల్పిస్తామని అధికారులు పేర్కొన్నారు. సర్పంచ్‌లు జవిడి ప్రతాప్‌రెడ్డి, కూన సులోచన, నాయకులు బద్దం మహేందర్‌రెడ్డి, ముస్కు శ్రీనివాస్, గడ్డం దేవారెడ్డి, పుర్కుటపు గంగారెడ్డి, గడ్డం రాజేశ్వర్‌రెడ్డి, పూండ్ర జనార్దన్‌రెడ్డి, గంగుల శ్రీనివాస్, బత్తిని మోహన్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



రాయికల్: కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

రాయికల్: రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని రామాజీపేట, మూటపల్లి, కొత్తపేటలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, సర్పంచ్‌లు బెజ్జంకి రమాదేవి, బత్తిని రాజేశంగౌడ్, బెక్కం తిరుపతి, ఎంపీటీసీలు మందుల శ్రీనివాస్, ఆకుల మహేశ్, ఉపసర్పంచ్‌లు హరీశ్‌రావు, రంజిత్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ బేతి మోహన్‌రెడ్డి, డైరెక్టర్లు లక్ష్మి పాల్గొన్నారు.

జగిత్యాలఅగ్రికల్చర్: జగిత్యాలరూరల్ మండలంలోని తక్కళ్లపల్లిలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ జైపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దశరథరెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సారంగాపూర్: బీర్‌పూర్ సింగిల్‌విండో పరిధిలోని కండ్లపల్లి, రంగసాగర్, సారంగాపూర్ మండలంలోని రేచపల్లిలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కేడీసీసీ బ్యాంక్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, ఎంపీపీ మసర్తి రమేశ్, జెడ్పీటీసీ మేడిపల్లి మనోహర్‌రెడ్డి, సర్పంచ్‌లు రమేశ్, స్వప్న, ప్రభాకర్, జయ, విండో సీఈవో తిరుపతి, డీసీఎంఎస్ అధికారి నర్సయ్య, ఎంపీటీసీ లావణ్య, మాజీ జెడ్పీటీసీ రమణ పాల్గొన్నారు.

ముగిసిన బీరయ్య ఉత్సవాలు

పెగడపల్లి: మండలంలోని బతికపల్లిలో గొల్ల, కుర్మ యాదవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్న బీరయ్య ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. స్థానిక గొల్లకుర్మలు, యాదవులు చొప్పదండికి చెందిన బీర్ల కళాకారులు ఆకట్టుకునే రీతిలో ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.